"మధురమైన పిల్లలూ - తండ్రిని సర్వము తెలిసినవారు అని అంటారు కానీ ప్రతి ఒక్కరూ తమ సమాచారాన్ని తప్పకుండా ఇవ్వాలి, సమాచారం ఇచ్చినట్లయితే తప్పకుండా అటెన్షన్ లభిస్తుంది"

ప్రశ్న:- అనంతమైన సృష్టిని స్వర్గంగా తయారుచేయాలి, అందుకే వివేకవంతులైన పిల్లల యొక్క పని ఏమిటి?

జవాబు:- ప్రతి ఒక్కరి యథార్థ సమాచారాన్ని తండ్రికి ఇవ్వడము. తండ్రికి సరైన సమాచారం ఇచ్చినట్లయితే తండ్రి శిక్షణ ఇస్తారు, మీలో ఈ భూతం ఉంది, దీని కారణంగా డిస్ సర్వీస్ అవుతుంది. తమ నడవడికను సరిదిద్దుకోండి. దేహాభిమానపు కోరికలను త్యాగం చేయండి. అనంతమైన సృష్టిని స్వర్గంగా తయారుచేయాలి, అందుకే అందరికీ జ్ఞానం ఇవ్వండి అని అందరి పట్ల తండ్రికి ఇదే దృష్టి ఉంటుంది, పేదవారిపైన అయితే ముఖ్యంగా ధ్యానముంటుంది.

గీతము:- నాకు ఆధారాన్ని ఇచ్చేవారు... (ముఝ్కో సహారా దేనే వాలే...)

ఓంశాంతి. ఎవరైతే మంచి పురుషార్థులు, నిశ్చయబుద్ధి కలవారిగా ఉన్నారో, వారు అర్థం చేసుకుంటారు, తప్పకుండా పరమపిత పరమాత్మ ఎవరినైతే ఆరాధిస్తారో, వారికే మహిమ ఉంది అని. ఎవరెవరైతే ఉండి వెళ్ళారో, వారి కర్తవ్యాల ఆధారంగా వారి మహిమను పాడుతారు. కొందరి మహిమ గురించి తెలుసు, కొందరి మహిమ గురించి తెలియదు. పిల్లలైన మీకైతే అందరి మహిమ గురించి తెలుసు. బాబాను సర్వము తెలిసినవారు అని అంటారు, కానీ సర్వము తెలిసినవారు అనే పదం యొక్క అర్థాన్ని పిల్లలు పూర్తిగా అర్థం చేసుకోరు. మా మనసులోని విషయాలైతే తండ్రికి తెలిసే ఉంటాయి, మేము మళ్ళీ ఏం రాయాలి అని ఎంతోమంది పిల్లలు భావిస్తారు, కానీ ఇది తప్పు. తండ్రి అయితే ఒక్కరే, మరి ఇంత మంది పిల్లల సంకల్పాలను చదువుతారా ఏమిటి! తండ్రి అయితే ఇక్కడకు వస్తారు, వచ్చి టీచర్ రూపంలో చదివిస్తారు. కనుక వీరు ఎలా చదువుతారు? నిశ్చయ బుద్ధి కలవారా కాదా? అన్నది అర్థం చేసుకుంటారు. అలాగని అక్కడ పరంధామంలో కూర్చొని ఈ ఆలోచనలు నడుస్తాయని కాదు. ఇలా అనుకోవడం పిల్లల పొరపాటు. బాబా, మేము ఏం సమాచారమివ్వాలి, మీకైతే అంతా తెలుసు అని రాస్తారు. కానీ అలా కాదు. చదివించేవారికి బ్రహ్మా ద్వారా తమ నడవడిక యొక్క, చదువు యొక్క సమాచారాన్ని ఇవ్వాలి. పోస్టాఫీస్ ద్వారా అడగాలి. మీకైతే అంతా తెలుసు, మేము బాబా నుండి దాగి ఉండలేము అని భావించడం కాదు. అలా కాదు. దీనిని అంధ శ్రద్ధ అని అంటారు. బాబాకు బ్రహ్మా ద్వారా సమాచారం ఇవ్వాలి. అనేక రకాల పిల్లలున్నారు కదా. ప్రతి ఒక్కరూ తమ సమాచారాన్ని ఇవ్వాలి. అందుకే అన్ని సెంటర్లను అడుగుతారు, 12 నెలల నుండి వస్తున్న వారి రిజిస్టరును మరియు ప్రతి ఒక్కరి వృత్తిని రాసి పంపించండి అని. ఒకవేళ బాబాకు తెలిస్తే ఎందుకు అడుగుతారు! ఏదైతే వారు తెలుసుకోవాలో, అది వీరు కూడా తెలుసుకోవాలి. మాధ్యమమైతే వీరే కదా. ట్రంక్ కాల్ కూడా మధ్యవర్తి ద్వారా జరుగుతుంది కదా. ఆపరేటర్ కావాలనుకుంటే వినగలరు కానీ అది అనుమతి లేదు. కావాలనుకుంటే వినగలరు. వారి వద్ద శబ్దం సరిగ్గా వస్తుంది. అలా ఇక్కడ కూడా ప్రతి ఒక్కరు సమాచారాన్ని వినిపించాలి. మధ్యలో ఎవరికైనా తెలియకపోతే, బి.కె లు సమాచారాన్ని ఇచ్చేందుకు నిమిత్తులై ఉన్నారు. ఎవరైతే జ్ఞానంలో పరిపక్వులైన, అనన్యులైన పిల్లలు ఉన్నారో - వారి పని పూర్తి సమాచారాన్ని ఇవ్వడము. ప్రతి ఒక్కరూ ఫ్యాక్టరీ యొక్క సమాచారాన్ని ఇవ్వాలి. ఎవరైతే వివేకవంతులైన పిల్లలు ఉంటారో, వారు రాస్తారు కూడా, అప్పుడు బాబా శిక్షణ ఇస్తారు. లేదంటే నడవడిక బాగు పడదు. గుణాలను పూర్తిగా ధారణ చేయరు. దేహాభిమానం చాలా ఉంది. దేహ-అహంకారం యొక్క కోరికలు చాలా ఉన్నాయి. వివేకవంతులైన పిల్లలు, ఈ-ఈ కారణాల వలన డిస్సర్వీస్ జరుగుతుంది అని వెంటనే సమాచారం ఇస్తారు. బాబా సావధానపరుస్తారు, ఇది భూతము, దీనిని తొలగించండి లేదంటే పద భ్రష్టులైపోతారు అని.

బాబా అనంతమైన సృష్టిని స్వర్గంగా తయారుచేసేవారు, వీరిని పైకి లేపాలి అని అందరి పట్ల దృష్టి ఉంటుంది. ముఖ్యంగా పేదవారి పట్ల ధ్యానం వెళ్తూ ఉంటుంది. దానం ఎల్లప్పుడూ పేదవారికే ఇవ్వడం జరుగుతుంది. పేదవారే నిమిత్తులుగా అయ్యారు. రాజ్యము స్థాపన అవుతూ ఉంది. ప్రజలైతే చాలామంది ఉంటారు. బ్రిటిష్ గవర్నమెంట్ ఉన్నప్పుడు బరోడా, గ్వాలియర్ మొదలైన రాజ్యాల రాజులు ఎవరైతే ఉండేవారో - ఒక రాజు, రాణి, మంత్రి మరియు మిగిలినవారు ప్రజలు ఉండేవారు. కొందరికి 20 లక్షల మంది ప్రజలు, కొందరికి 30 లక్షల మంది ప్రజలు... నంబరువారుగా ఉండేవారు. దర్బారులో రాజులందరినీ పిలిచేవారు. దర్బారులో కూడా నంబరువారుగా కూర్చునేవారు. మహారాజుల లైను వేరు,

రాజులది పేరు, రాయ్ బహాదూర్, రాయ్ సాహెబ్ మొదలైన టైటిళ్ళు కలవారు ఎందరో, నంబరువారుగా ఉండేవారు. ఇక్కడ కూడా అలాగే ఉంటుంది. ఉన్నతోన్నతమైనవారు తండ్రి. వారి పట్ల అయితే అందరూ గౌరవాన్ని ఉంచాలి. తండ్రే వచ్చి కల్ప-కల్పము భారత్ ను స్వర్గంగా తయారుచేస్తారు. భారతవాసులు తండ్రిని నిందించడం మొదలుపెడతారు. సతోప్రధానం నుండి సతో, రజో, తమోలలోకి తప్పకుండా పడిపోవాల్సిందే. కనుక ఉన్నతోన్నతమైనవారు భగవంతుడు, తర్వాత వారితో సంబంధమున్నవారు సూక్ష్మవతనవాసులైన బ్రహ్మా, విష్ణు, శంకరులు. వృక్షం గురించైతే తెలియాలి కదా. తండ్రినే ఈ వృక్షం యొక్క నాలెడ్జ్ ఫుల్ అని అంటారు. ఇంకెవ్వరిలోనూ నాలెడ్జ్ లేదు. కనుక ఉన్నతోన్నతమైనవారు తండ్రి, తర్వాత బ్రహ్మా, విష్ణు, శంకరులు, తర్వాత ప్రజాపిత బ్రహ్మా మరియు జగదంబ, మాతా-పితలుగా ప్రసిద్ధమైనవారు. జగదంబ సరస్వతి బ్రహ్మా పుత్రిక. వారికి కూడా ఒక పేరు ఉండాలి. కొందరు అంబ అని అంటారు, కొందరు కాళి అని అంటారు, కొందరు సరస్వతి అని అంటారు. చాలా పేర్లు పెట్టడం జరిగింది. వీరు ప్రజాపిత బ్రహ్మా, మరియు ఆ తర్వాత బి.కె సరస్వతి. సరస్వతి వద్ద సితార ఉన్నట్లుగా చూపిస్తారు. మొట్టమొదట ముఖ్యమైనవారు గాడెస్ ఆఫ్ నాలెడ్జ్ (జ్ఞాన దేవి). ఎలాగైతే వీరికి జ్ఞాన మురళీనిచ్చారో, అలా వారికి సితారనిచ్చారు. మొట్టమొదట ముఖ్యమైనవారు గాడెస్ ఆఫ్ నాలెడ్జ్ (జ్ఞాన దేవి), సరస్వతి, జగదంబ. ఏ జ్ఞానము? రాజయోగం యొక్క జ్ఞానము. వీరికి ఎవరు ఇచ్చారు? జ్ఞానసాగరుడు. జ్ఞానసాగరుడైన తండ్రి ద్వారా ఈ బ్రహ్మా కూడా నేర్చుకున్నారు, అలానే పిల్లలు కూడా నేర్చుకున్నారు. వీరు మళ్ళీ జ్ఞాన-జ్ఞానేశ్వరి నుండి రాజ-రాజేశ్వరిగా అవుతారు. తతత్వమ్. బ్రహ్మా మరియు సరస్వతి, ఇరువురూ జ్ఞాన-జ్ఞానేశ్వరులు అయినట్లు. ఈశ్వరుని నుండి సహజ రాజయోగం యొక్క జ్ఞానాన్ని పొంది రాజ్యాన్ని పొందారు. తతత్వమ్. లక్ష్మీ-నారాయణులు ఒక్కరే ఏమైనా ఉంటారా. ఈ రాజ్యం స్థాపన అవుతూ ఉంది. ఎంతమంది బ్రాహ్మణ-బ్రాహ్మణీలు ఉన్నారు, చదువుకుంటున్నారు, వీరు మళ్ళీ పూజ్య రాజా-రాణులుగా అవుతారు. తర్వాత సతోప్రధానము నుండి సతోలోకి వస్తూ రెండు కళలు తగ్గిపోతాయి, మళ్ళీ రజో, తమోలలోకి వచ్చి పూజ్యుల నుండి పూజారులుగా అయిపోతారు. మనమే పూజ్యులుగా ఉండేవారము, మనమే పూజారులుగా అయ్యాము. పరమాత్మ కోసం ఇలా అనరు. వారు పూజారిగా ఎలా అవుతారు. మనం రజో, తమోలలోకి వచ్చి పూజారులుగా అయ్యాము. తండ్రి అర్థం చేయించారు - వాస్తవానికి ధర్మ శాస్త్రాలు ఉన్నవే నాలుగు. ముఖ్యమైనది శ్రీమద్భగవద్గీత, అది తల్లి-తండ్రి. మిగిలిన ఇస్లామ్, బౌద్ధ మొదలైన ధర్మాల గ్రంథాలు దానికి పిల్లలు. ఉన్నతోన్నతమైనది గీత, ఆ తర్వాత ఇస్లామ్ వారి శాస్త్రము. ధర్మ స్థాపన యొక్క ముఖ్యమైన శాస్త్రాలు ఇవి. మొట్టమొదటిది దేవీ-దేవతా ధర్మము, దాని శాస్త్రము గీత. దాని ఉపదేశించినవారు పరమపిత పరమాత్మ. వారే జ్ఞానసాగరుడు. తప్పకుండా వారిని ఉన్నతంగా ఉంచాలి. మిగిలినవి వంశాలు. దేవీ-దేవతలది ముఖ్యమైన వంశము. ఆ తర్వాత ఇస్లాముల, బౌద్ధుల వంశాలు. ఉన్నతోన్నతమైనవారు అయితే ఒక్క తండ్రే. ధర్మ సమ్మేళనంలో, మొట్టమొదట అయితే ఉన్నతోన్నతమైనది ఉండాలి. ఆ ధర్మం ప్రాయఃలోపమైపోయింది. అది ఇప్పుడు మళ్ళీ స్థాపన అవుతూ ఉంది. స్థాపన చేసేవారు పరమపిత పరమాత్మ. వారైతే నిరాకారుడు, అవును, బ్రహ్మా ద్వారా చేస్తున్నారు. పరమపిత పరమాత్మ బ్రహ్మా ద్వారా బ్రాహ్మణులను రచించారు అని అంటూ ఉంటారు కూడా. కృష్ణుడు బ్రహ్మా ద్వారా బ్రాహ్మణులను రచించారు అని అనరు. పరమపిత పరమాత్మ బ్రహ్మా ముఖం ద్వారా బ్రాహ్మణులను రచించారు, తర్వాత ఆ బ్రాహ్మణులే సూర్య వంశీయులుగా, చంద్ర వంశీయులుగా అవుతారు. కనుక సూర్యవంశీ, చంద్రవంశీ ధర్మము యొక్క స్థాపన అవుతూ ఉంది. మీరు దేవీ-దేవతా ధర్మం యొక్క వంశము. మీకు తెలుసు, మా తర్వాత మళ్ళీ రెండవ నంబరు వంశము ఇస్లాములది ఉంటుంది, ఆ తర్వాత బౌద్ధులది ఉంటుంది. ఈ విధంగా వృద్ధి జరుగుతుంది. ఇవన్నీ బుద్ధిలో ధారణ అవ్వాలి. ఏదైతే గతించిపోయిందో, దాని శాస్త్రాలు తయారుచేస్తారు. ఇప్పుడు ఏదైతే జరుగుతుందో, డ్రామా షూటింగ్ అవుతూ ఉంటుంది. మళ్ళీ కల్పం తర్వాత రిపీట్ అవుతుంది. మొత్తం ప్రపంచంలోని యాక్షన్ షూటింగ్ అవుతూ ఉంది. మళ్ళీ 5 వేల సంవత్సరాల తర్వాత మీ ఈ పాత్ర నడుస్తుంది. ఇవి చాలా అర్థం చేసుకోవాల్సిన విషయాలు. ఉన్నతోన్నతమైనవారు శివబాబా, ఆ తర్వాత జగదంబ మరియు ప్రజాపిత బ్రహ్మా మరియు వారి పిల్లలు. ముగ్గురు సోదరులైతే ఉన్నారు, ఇకపోతే పెద్ద సోదరుడైన దేవీ-దేవతా ధర్మం లేదు. ప్రాయఃలోపమైపోయింది. తప్పకుండా, అది ఎప్పుడైతే ఉండదో, అప్పుడే ఈ ధర్మం యొక్క స్థాపన మళ్ళీ జరుగుతుంది మరియు మిగిలినవన్నీ సమాప్తమైపోతాయి. దేవీ-దేవతా ధర్మం ఉన్నప్పుడు మిగిలిన సోదరులు ఉండరు. ఇవి తర్వాత వస్తాయి. రచయిత ఒక్క తండ్రే మరియు రచన ఒకటే. తండ్రి అంటారు, నేను మళ్ళీ రాజయోగాన్ని నేర్పించేందుకు వచ్చాను. వినాశనం కోసం ఈ మహాభారత యుద్ధం నిలబడి ఉందని కూడా మీకు తెలుసు.

పిల్లలైన మీకు డ్రామా గురించి మంచి రీతిలో తెలుసు. ఇవన్నీ చదువు యొక్క విషయాలు. దొంగలు వచ్చి బంగారం మొదలైనవి దోచుకునేందుకు ఇక్కడ అటువంటి వస్తువులేవీ ఉండవు. ఇది పాఠశాల. పాఠశాలలో పుస్తకాలు,

మ్యాపులు మొదలైనవి ఉంటాయి. ఇది కూడా పాఠశాల. ఇవి మ్యాపులు. భయపడే విషయమేదీ లేదు. దొంగలు ఏం చేస్తారు? వస్తువులైతే ఏమీ లేవు. ఇకపోతే, కొందరిది మట్టిలో కలిసిపోతుంది...అని అంటూ ఉంటారు. తండ్రి అర్థం చేయిస్తున్నారు, ఎంత లక్షాధికారులైనా, కోటీశ్వరులైనా, కోట్లకు పడగెత్తినవారైనా, ఆ ధనం అంతా బూడిదలో కలిసిపోనున్నది. మీది సత్యమైన సంపాదన. అందరికన్నా పదమపతులు మీరు. మీరు ఈ సంపాదనను మీతో పాటు తీసుకువెళ్తారు. మేము అంతా స్వర్గంలోకి ట్రాన్స్ఫర్ చేస్తాము అని మీకు తెలుసు. బాబాతో అంటారు - బాబా, మాకు మళ్ళీ స్వర్గంలో ఇవ్వండి. వడ్డీతో సహా గవ్వలకు బదులుగా వజ్రాలను ఇవ్వండి. ఎంత అర్థం చేసుకోవాల్సిన విషయాలు. అది కూడా శ్రీమతంపై నడుచుకోవాలి. గృహస్థ వ్యవహారాన్ని కూడా సంభాళించుకోవాలి, కానీ శ్రీమతంపై నడుచుకోవాలి. మనుష్యులు చాలా ఖర్చు చేస్తారు. అప్పులు తీసుకొని కూడా తీర్థాలకు వెళ్తారు. అదంతా భక్తి మార్గం యొక్క సామాగ్రి. ఇవి కూడా అన్నీ అనాదియే. దిగజార్చేందుకు కూడా వస్తువులు కావాలి కదా. తమోప్రధానంలోకి వెళ్ళాల్సిందే. అప్పుడే నేను వచ్చి అర్థము చేయిస్తాను - మీరు ఎంత నింద చేసారు, అందుకే దుర్గతిని పొందారు అని. కల్ప-కల్పము ఏదైతే నడవడిక నడుచుకుంటారో, మళ్ళీ అలాగే నడుచుకుంటారు. జ్ఞానము మరియు భక్తి. ఎప్పుడైతే పూర్తి దుర్గతి జరుగుతుందో, అప్పుడు సర్వుల సద్గతి కోసం తండ్రి రావలసి ఉంటుంది. ఈ జపాలు మొదలైనవి చేస్తూ-చేస్తూ కళలు తగ్గిపోతూ వస్తాయి. పూర్తిగా నల్లగా అయిపోతారు. మళ్ళీ రాత్రి తర్వాత పగలు వస్తుంది. ఈ డ్రామా అంతా బుద్ధిలో ఉండాలి. మనుష్యులు, ఎవరైతే జ్ఞానం తీసుకోరో, వారు కేవలం చూడడంతోనే వాహ్-వాహ్ అని అంటారు. బయటకు వెళ్ళగానే సమాప్తము. ఇన్ని ప్రదర్శనీలు జరిగాయి, ఒక్కరు కూడా నిశ్చయబుద్ధి కలవారిగా అవ్వలేదు. అర్థం చేసుకోవడానికి వస్తారు కానీ నిశ్చయబుద్ధి కలవారు ఒక్కరు కూడా లేరు. మాయ పూర్తి నిశ్చయంలో నిలువనివ్వదు. బంధనంలో ఉన్న గోపికలు (కుమారీలు) ఇంట్లో కూర్చుని రాస్తారు - బాబా, మేమైతే మీ వారిగా అయిపోయాము, మిమ్మల్ని తెలుసుకున్నాము, మేము మీ వారమే. మరణిస్తాను కానీ ఎప్పుడూ వివాహం చేసుకోను, బంధనం కారణంగా రాలేను. కొద్దిగా ఆసక్తి కలిగినా ఎలా వచ్చేస్తుంటారు. మరి కొందరితో 10-20 సంవత్సరాలు తల బాదుకున్నా సరే, అర్థం చేసుకోరు. ఇక్కడైతే బాబా 21 జన్మల ప్రాణ దానమిస్తారు. కాలుడిపై విజయం పొందేలా చేస్తారు. అక్కడ అకాల మృత్యువులు ఎప్పుడూ జరగవు. కనుక బాబా శ్రీమతంపై నడుచుకోవాలి, దానమివ్వాలి. ఇతరుల జీవితాలను కూడా వజ్ర తుల్యంగా తయారుచేయాలి. ఎవరి భాగ్యం వారిదే కావచ్చు, కానీ మురళీనైతే తప్పకుండా చదవాలి. మురళీ అయితే ఎక్కడ నుండి అయినా లభించగలదు. ఒకానొక రోజున అనేక భాషలలో మురళీ వెలువడుతుంది. అచ్చా!

మధురాతి మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. స్వయం యొక్క ఉన్నతి కోసం తమ నడవడిక మరియు చదువు గురించిన సత్యాతి-సత్యమైన సమాచారాన్ని తండ్రికి ఇవ్వాలి. తమ మరియు సర్వుల జీవితాలను వజ్రతుల్యంగా తయారుచేయాలి.

2. గృహస్థ వ్యవహారాన్ని సంభాళిస్తూ, శ్రీమతంపై పూర్తిగా నడుచుకోవాలి. తెలివైనవారిగా అయి తమదంతా స్వర్గం కోసం ట్రాన్స్ఫర్ చేయాలి.

వరదానము:- తండ్రి ఛత్రఛాయ కింద సదా రక్షణను అనుభవం చేసే సర్వ ఆకర్షణ ముక్త భవ

ఎలాగైతే, స్థూల ప్రపంచంలో ఎండ మరియు వర్షం నుండి రక్షించుకోవడానికి ఛత్రఛాయను ఆధారంగా తీసుకుంటారు, అది స్థూలమైన ఛత్రఛాయ మరియు ఇది తండ్రి యొక్క ఛత్రఛాయ, ఇది ఆత్మను ప్రతి సమయము సురక్షితంగా ఉంచుతుంది. వారిని ఏ ఆకర్షణ తన వైపుకు ఆకర్షించలేదు. హృదయపూర్వకంగా బాబా అని అన్నారంటే సురక్షితంగా ఉంటారు. ఎలాంటి పరిస్థితి వచ్చినా కానీ - ఛత్రఛాయ లోపల ఉండేవారు సదా రక్షణను అనుభవం చేస్తారు. మాయ ప్రభావం యొక్క సెగ కూడా రాజాలదు.

స్లోగన్:- ఎటువంటి స్వరాజ్య అధికారిగా అవ్వాలంటే, ఆధీనత సమాప్తం అయిపోవాలి.